



# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం 9 మార్చి 2025 పేజీలు 8


# ఇందిరా మహిళా శక్తి దేశానికి ఘనకీర్తి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇందిరా మహిళా శక్తి దేశానికి ఘనకీర్తి అన్నారు మంత్రి సీతక్క. రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు.మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ లో ని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి తోపాటు పలువురు మంత్రులు, మహిళా ప్రముఖులు పాల్గొన్నారు. 600 ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లు చేశామన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా 115 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. 31 జిల్లాల్లో మహిళా పెట్రోల్ బంక్ లకోసం ఒప్పందం జరిగిందన్నారు. గతంలో

-మిగతా 2లో

# రీజినల్ రింగ్ రోడ్ గురించి నితిన్ గడ్కరీతో చర్చించాం





**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో 10 నేషనల్ హైవేలను పూర్తి చేశామన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. రూ.6280కోట్లతో 285 కి.మీ కొత్త జాతీయ రహదారులను నిర్మించామని తెలిపారు. రహదారుల ప్రారంభానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వస్తారన్నారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత కొత్త హైవేలను నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారని చెప్పారు కిషన్ రెడ్డి. రీజినల్ రింగ్ రోడ్ గురించి నితిన్ గడ్కరీతో చర్చించామన్నారు కిషన్ రెడ్డి. ఫైనాన్స్ కు సంబంధించి

-2 లో

# కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపండి

## అశ్వినీ వైష్ణవ్‌కు పొన్నం ప్రభాకర్ లేఖ

- భక్తుల రద్దీని దృష్టి పెట్టుకొని రైలును నడపాలని విజ్ఞప్తి
- శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళుతున్నారన్న మంత్రి
- పదేళ్లుగా రైలు కోసం విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలకు వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రికి లేఖ రాశారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళతారని పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రస్తుతం కరీంనగర్ నుంచి తిరుపతికి వారానికి రెండుసార్లు, గురువారం, ఆదివారం మాత్రమే రైలు వెళు తోందని ఆయన అన్నారు. ఆ ఎక్స్ ప్రెస్ రైలు తిరుపతి నుంచి కరీంనగర్‌కు బుధ, శనివారాల్లో బయలుదేరుతుందని అన్నారు. యూపీఏ హయాంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతికి వెళ్లడానికి వీలుగా ఈ రైలును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఉత్తర తెలంగాణ ప్రాంతాల నుంచి శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోందని, ఈ నేపథ్యంలో ఈ రైలు ప్రతిరోజు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. గత పదేళ్లుగా ఈ రైలు కోసం విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ లేఖలో గుర్తు చేశారు. ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా రైలును నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# 600 ఆర్టీసీ బస్సులకు మహిళలే ఓనర్లు





**హైదరాబాద్ పెన్ పవర్:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో డ్వాక్రా సంఘాల గురించి మర్చిపోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం (మార్చి 8) సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్?లో మహిళా శక్తి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరై ప్రసగించారు. గత కాంగ్రెస్ పాలనలో డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు..

-2 లో

## రేవంత్ రెడ్డికి మంద కృష్ణ

# మాదిగ బహిరంగ లేఖ

- ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామక పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని విజ్ఞప్తి
- అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని చెప్పారని గుర్తు చేసిన మంద కృష్ణ
- గ్రూప్స్ ఫలితాల వెల్లడి తేదీలను ప్రకటించవద్దని విజ్ఞప్తి

-2 లో





## ఇందిరా మహిళా శక్తి దేశానికి ఘనకీర్తి : మంత్రి సీతక్క

- మొదటి పేజి తరువాయి

ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదబీమా, రుణబీమా కల్పించామన్నారు. పది లక్షల ప్రమాద బీమా , రెండు లక్షల వరకు లోన్ బీమా ఇస్తున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. మహిళలకోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని కోరారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుంటే.. కొంతమంది ఓర్వలేకపోతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు.

## రీజినల్ రింగ్ రోడ్ గురించి నితిన్ గడ్కరీతో చర్చించాం

- మొదటి పేజి తరువాయి

ట్రై పార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి రూ 18 వేల 772 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారని తెలిపారు. దీనికి సంబంధించి కేంద్ర కేబినెట్ నోట్ కూడా రెడీ అవుతున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ నెలలో బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తవుతుందన్నారు కిషన్ రెడ్డి. ఆరంఘర్ నుంచి శంషాబాద్ కు ఆరు లేన్ల హైవే పూర్తయిందన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వెళ్లే వాళ్ల కోసం సిగ్నల్ ఫ్రీ రోడ్ పూర్తయిందన్నారు. బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ పూర్తయతే కూకట్ పల్లి ,పటాన్ చెరు మధ్య ట్రాఫిక్ తగ్గుతుందన్నారు కిషన్ రెడ్డి.

## రేవంత్ రెడ్డికి మంద కృష్ణ మాదిగ బహిరంగ లేఖ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు రాష్ట్రంలో అన్ని రకాల ఉద్యోగ నియామక పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు. ఈ నెల 12వ తేదీ నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని ప్రభుత్వం చెప్పిందని గుర్తు చేశారు. అంతలోనే గ్రూప్స్ ఫలితాల వెల్లడి తేదీలను ప్రకటించడం సరైంది కాదని ఆన్నారు. దీనివలన ఎస్సీలకు మళ్లీ అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## 600 ఆర్టీసీ బస్సులకు మహిళలే ఓనర్లు

- మొదటి పేజి తరువాయి

కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పదేళ్ల పాటు డ్వాక్రా సంఘాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. మేం అధికారంలోకి వచ్చాక.. మహిళ స్వయం సహాయ సంఘాలకు ఏడాదికి రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగా.. ఈ ఏడాది రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు.. వివిధ వ్యాపారాలు చేసే విధంగా ఒప్పందాలు చేశామని.. ఇందులో భాగంగానే మహిళ స్వయం సహాయ సంఘాలకు ఆర్టీసీ బస్సులను ఇచ్చామన్నారు. మహిళలు ఇవాళ 600 ఆర్టీసీ బస్సులకు యజమానులు అయ్యారని అన్నారు. అలాగే.. 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్?ను డ్వాక్రా మహిళలు ఉత్పత్తి చేయబోతున్నారని తెలిపారు. తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి మహిళలే పునాదులు కావాలని ఆకాంక్షించారు. ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళలకే అప్పజెప్పామని గుర్తు చేశారు. గతంలో మహిళలకు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 వేల కోట్లు అయినా ఇచ్చిందా..? గతంలో పేదలు చదువుకునే పాఠశాలలు, కళాశాలల గురించి పట్టించుకున్నారా..? అని ప్రశ్నించారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.

# మైలార్ దేవ్ పల్లిలో 20 లక్షల దారి దోపిడి కేసును చేధించిన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారిదోపిడి కేసును చేధించారు పోలీసులు. రాఘవేంద్ర కాలనీకి చెందిన జితేందద్ బజాజ్ రూ. 20 లక్షల రూపాయల నగదును ద్విచక్రవాహనంపై తీసుకువెళ్తుండగా దోపిడీ చేసిన నలుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను మీడియా ముందు ప్రవేశ పెట్టి నగదును స్వాధీనం చేసుకున్నారు.రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు డీసీపీ శ్రీనివాస్ పోలీసుల వివరాల ప్రకారం.. మార్చి 4న జితేందద్ బజాజ్ బ్యాంక్ నుంచి 20 లక్షలు విత్ డ్రా చేసుకొని వస్తుండగా ఫాలో అయి దోపిడీకి పాల్పడ్డారు దుండగులు. బైక్ ను కారుతో ఢీకొట్టి రూ., 20 లక్షల నగదుతో పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. దుండగులు ఆదిలాబాద్ మీదుగా మహారాష్ట్ర నుంచి రాజస్థాన్ కు పరారైనట్లు గుర్తించారు. మహారాష్ట్ర బార్డర్ లో కారు దిగి బస్సెక్కి వెళ్లారు దుండగులు. రాజస్థాన్ లో ముగ్గురు నిందితులు సచిన్,సీతారాం స్వామి,హేమంత్ శర్మలను అరెస్ట్ చేశారు పోలీసులు , మరొకరు పరారీలో ఉన్నారు.

అరెస్ట్ అయిన నిందితుల నుంచి రూ. 18 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నాం. గతంలో జితేందర్ బజాజ్ కి చెందిన %ూ=వీ% ప్రొడక్ట్ పరిశ్రమలో పనిచేసిన సచిన్ స్వామి, ప్రస్తుతం పనిచేస్తున్న ప్రశాంత్ లు ప్లాన్ ప్రకారమే నగదు చోరీ చేశారు. చోరీకి ముందు గత వారం రోజుల క్రితం నుంచి రెక్కీ నిర్వహించారు నిందితులు. పరారీలో ఉన్న మరొకరి కోసం గాలిస్తున్నాం అని తెలిపారు.

# వీల్‌చైర్ లేక ఆస్పత్రిపాలైన లెఫ్టినెంట్ జనరల్ భార్య.. ఎయిర్ ఇండియాపై ప్యాసింజర్ల ఆగ్రహం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎయిర్ ఇండియా వీల్ చైర్ల కొరత..ముందస్తుగా బుక్ చేసుకున్నా అందుబాటులో లేవు. అర్ధగంట పాటు వేచివున్న ప్యాసింజర్..వీల్ చైర్ దొరక్క పోవడంతో నడిచేందుకు యత్నించి మైకం కమ్మి కిందదపడటంతో తీవ్రగాయాలు. .ఐసీయూలో చికిత్స పొందుతోంది..ఈ ఘటన ఇదంతా ఢిల్లీ ఎయిర్ పోర్టులో శనివారం (మార్చి8) మహిళా దినోత్సవం రోజున జరిగింది.వివరాల్లోకి వెళితే.. శనివారం మధ్యాహ్నం ఢిల్లీలో ఎయిర్ పోర్టులో 82యేళ్ల వృద్ధురాలు ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఎయిర్ ఇండియాలో ముందస్తుగా బుక్ చేసుకున్నప్పటికీ వీల్ చైర్ అందించకపోవడంతో సొమ్మసిల్లిన వృద్ధురాలు కిందపడి పోయింది. తీవ్రగాయాలతో ఇంటెన్సివ్ కేర్ లో చికిత్స పొందుతోంది. మెదడు రక్తస్రావం జరిగినట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధురాలు.. పైగా మహిళ.. ఆపై ఓ లెఫ్ట్ నెంట్ జనరల్ భార్య..అయినప్పటికీ ఒక్క వీల్ చైర్ ఏర్పాటు చేయలేకపోయారు. సొమ్మసిల్లి మా అమ్మమ్మ కిందపడటంతో పెదవి, తలకు తీవ్రగాయాలయ్యాయి.

రక్తంపోయింది. ఎలాంటి ప్రథమ చికిత్స లేకుండా విమానం ఎక్కించారు. ఆమె ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. బాధితురాలి మనవరాలు ఎయిర్ ఇండియాపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో బాధితురాలి మనవరాలు కన్వర్ తన కోపాన్ని వ్యక్తం చేస్తూ “మీరు నా అమ్మమ్మను చాలా దారుణంగా హింసించారు. అస్సలు పట్టించుకోలేదు. మీరు సిగ్గుపడాలి” అని రాశారు.ఈ దారుణాన్ని వివరిస్తూ..మార్చి 4న ఢిల్లీ నుంచి బెంగళూరుకు వెళ్లే విమానం కోసం కుటుంబం వీల్‌చైర్‌ను ఎలా ముందుగానే బుక్ చేసుకున్నారో ఆమె వివరించింది. అయితే విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత, ఎయిర్ ఇండియా సిబ్బందికి, విమానాశ్రయ హెల్ప్ డెస్క్‌కు ,ప్రత్యామ్నాయ

విమానయాన సిబ్బందికి కూడా పదేపదే రిక్వెస్ట్ చేసినా వీల్‌చైర్ కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేసింది.

ఎయిర్ ఇండియా నిర్లక్ష్యంపై బాధితురాలి కుటుంబ సభ్యులు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ , ఎయిర్ ఇండియాకు ఫిర్యాదులు చేశారు. వారి స్పందన కోసం ఎదురు చూస్తున్నారు.

# గొప్ప వాళ్లందరూ ఇలాగే పాక్కుంటూ వెళతారేమో

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- మెగా ఉమెన్స్ పేరిట స్పెషల్ ఇంటర్వ్యూ
- చిరంజీవి, నాగబాబు, అంజనా దేవి, విజయ, మాధవిలతో ఇంటర్వ్యూ
- ఆసక్తికర అంశాలు వెల్లడించిన మెగాస్టార్



**హైదరాబాద్ పెన్ పవర్:**మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ చిరంజీవి కుటుంబంలోని మహిళలతో ప్రత్యేక వీడియో రూపొందించారు. మెగా ఉమెన్స్ పేరిట రికార్డ్ చేసిన ఈ స్పెషల్ ఇంటర్వ్యూలో చిరంజీవి, నాగబాబుతోపాటు వారి మాతృమూర్తి అంజనా దేవి, వారి చెల్లెళ్లు మాధవి, విజయ కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా చిరంజీవి బాల్యంలో జరిగిన ఓ సంఘటనను అందరితో పంచుకున్నారు. ఇంట్లో పిల్లలందరిలోకి తానే పెద్దవాడ్ని వెల్లడించారు. "అప్పుడు నాకు మూడేళ్ల వయసుంటుంది అనుకుంటా... ఇంట్లోంచి పాక్కుంటూ రోడ్డు మీదకి వచ్చేశాను. ఎటు వెళ్లాలో అర్థంకాక రోడ్డుమీదే ఏడుస్తూ ఉండిపోయాను. అక్కడే ఓ కొలిమి ఉంది. అందులో పనిచేసే వ్యక్తి నన్ను గమనించి కొలిమి వద్దకు తీసుకెళ్లాడు. మీ అబ్బాయి ఇక్కడ ఉన్నాడంటూ మా ఇంట్లో వాళ్లకు కబురు చేశారు. అప్పటికే నేను కొలిమి వద్ద మసి పూసుకుని గుర్తుపట్టలేని విధంగా ఉన్నాను. ఇంతలో అమ్మ వచ్చింది. మసి పూసుకుని ఉన్న నన్ను చూసి ఎవరి బిడ్డో అనుకుంది. వీడు మా అబ్బాయి కాదు అని వెళ్లిపోబోయింది. మళ్లీ ఎందుకనో ఆగి... పరీక్షగా చూసి వీడు మా అబ్బాయే అంటూ గుర్తుపట్టింది. నన్ను ఇంటికి తీసుకువచ్చి... ఎటూ వెళ్లిపోకుండా కాలికి తాడు కట్టేసింది. అప్పట్లో శ్రీకృష్ణుడు అంతటివాడ్ని కూడా కాలికి తాడుతో కట్టేశారు... నన్ను కూడా అలాగే కట్టేశారు. గొప్పవాళ్లంతా ఇంతేనేమో... పాక్కుంటూ వెళతారేమో" అంటూ చిరంజీవి చమత్కరించారు.

**రమ చనిపోవడంతో చేతుల మీద ఎత్తుకుని ఇంటికి తీసుకెళ్లాం**

ఈ ఇంటర్వ్యూలో చిరంజీవి ఇప్పటివరకు చాలామందికి తెలియని ఓ విషయం చెప్పారు. తాము ఇప్పుడు ఐదుగురు ఉన్నామని... కానీ చిన్నప్పుడే ముగ్గురు బిడ్డలు చనిపోయారని వెల్లడించారు. తాను 6వ తరగతిలో ఉన్నప్పుడు రమ అనే సోదరి ఉండేదని, ఆమె ఆరోగ్యం బాగాలేకపోతే ఆసుపత్రికి తీసుకెళ్లామని, రెండ్రోజుల తర్వాత చనిపోయిందని తెలిపారు. దాంతో ఆమెను చేతుల్లోకి ఎత్తుకుని ఇంటికి తీసుకెళ్లామని, ఇరుగుపొరుగు వారి సాయంతో మిగతా కార్యక్రమాలు పూర్తి చేశామని గుర్తు చేసుకున్నారు. అప్పటికి తన తండ్రి ఉద్యోగ రీత్యా ఇంట్లో లేరని, ఆయన లేకుండానే ఇవన్నీ చేశామని, ఆయన వచ్చాక ఎంతో బాధపడ్డారని చిరు విచారం వ్యక్తం చేశారు.


**ఉమెన్స్ డే సందర్భంగా మెగా మాతృమూర్తి అంజనా దేవి సలహా ఇదే**

ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా మెగా మాతృమూర్తి అంజనా దేవి ఇప్పటి జనరేషన్ కు ఓ సలహా ఇచ్చారు. కుటుంబ సభ్యులు అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు,అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు అందరూ కలిసి పరస్పరం తోడుగా ఉంటే ఎంతో బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కానీ ఇప్పటి రోజుల్లో మనుషుల మధ్య ప్రేమలు తగ్గిపోయాయనిపిస్తోందని విచారం వ్యక్తం చేశారు. తన కుటుంబం విషయానికొస్తే... తన కుమారులు, కుమార్తెలతోనే కాకుండా... కోడళ్లతోనూ తనకు మంచి అనుబంధం ఉందని సంతోషం వ్యక్తం చేశారు. చిరంజీవి అర్ధాంగి సురేఖ అయితే తనకు కూతురితో సమానం అని చెప్పుకొచ్చారు.

**ఇంట్లో తల్లికి ముద్దుల బిడ్డ ఎవరో చెప్పిన నాగబాబు**

ఇక మెగా బ్రదర్ నాగబాబు కూడా తన అభిప్రాయాలను పంచుకున్నారు. తమ ఇంట్లో అందరికంటే తల్లికి పవన్ కల్యాణ్ అంటేనే ఇష్టమని చెప్పారు. పవన్ చిన్నప్పుడు బలహీనంగా ఉండేవాడని, అతడి ఆరోగ్యం బాగుండేది కాదని, అందుకే తల్లి అతడిపై ప్రత్యేక శ్రద్ధ చూపించేదని వివరించారు. పవన్ కు ఇష్టమైనవే అమ్మ ఎక్కువగా వండేది అని గుర్తు చేసుకున్నారు. మా ఇంట్లో పవన్ ఒక స్పెషల్ కిడ్ అని అభివర్ణించారు.

# హోటల్ బిల్‌పే చేస్తుండగా యువకుడికి హార్ట్ అటాక్.. స్పాట్‌లోనే




**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో సడెన్ హార్ట్ అటాక్ లతో మరణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఆకస్మిక గుండెపోటుతో యువకులు, చిన్నపిల్లలతో సహా అన్ని వయస్సుల వారు విషాదకర పరిస్థితుల్లో తమ ప్రాణాలు కోల్పోతున్నారు. వీటికి సంబంధించిన భయంకరమైన వీడియోలు సోషల్ మీ డియాలో తరుచుగా కనిపిస్తున్నాయి. అయితే ఈ మరణాల గురించి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం గమనార్హం. తాజాగా ఇలాంటి ఘటనే రాజస్థాన్ లోని రాజసమండ్ లో జరిగింది. రెస్టారెంట్ లో భోజనం చేసి బిల్లు చెల్లిస్తుండగా గుండెపోటుతో యువకుడు ప్రాణాలు కోల్పోయిన విషాదకర దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యింది. అప్పటివరకు ఆరోగ్యంగా, యాక్టివ్ గా ఉన్న యువకుడు అంతలోనే మరణించడం అక్కడున్నవారిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ వీడియోలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

రెస్టారెంట్ లో బిల్లు చెల్లించేందుకు కౌంటర్ దగ్గరకు వెళ్లిన యువకుడు సడెన్ హార్ట్ అటాక్ తో ఎలా కుప్పకూలాడో వైరల్ వీడియాలో కనిపిస్తుంది. క్యాషియర్ బిల్లు ఇచ్చిన తర్వాత యువకుడు కౌంటర్ పై కుప్పకూలడం ఆ తర్వాత నేలపై పడిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. యువకుడు స్పాట్ లో చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజస్థాన్ కు చెందిన 27యేళ్ల సచిన గరు రాజసమండ్ మునిపల్ శాఖలో శానిటేషన్ వర్కర్ గా పనిచేస్తున్నాడు. అతని తండ్రి పోలీస్ డిపార్టుమెంట్ లో పనిచేస్తున్నాడు. మార్చి 1న స్థానికంగా ఓ రెస్టారెంట్ కు భోజనానికి వెళ్లిన సచిన్.. భోజనం తర్వాత బిల్లు చెల్లించేందుకు కౌంటర్ దగ్గరకు వెళ్లాడు.. క్యాషియర్ బిల్లు ఇవ్వగా డబ్బులు తీసి ఇచ్చే క్రమంలో సచిన్ గుండెపోటు వచ్చింది. దీంతో కౌంటర్ పై పడి ఆతర్వాత కిందపడిపోయాడు. హోటల్ సిబ్బంది అతన్ని లేపేందుకు ప్రయత్నించగా అప్పటికే చనిపోయాడు. ఈ విషాదకరమైన దృశ్యాలకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది . ఈ వీడియో చూసిన నెటిజన్లు.. సడెన్ హార్ట్ అటాక్ లతో పెరుగుతున్న మరణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. దేశంలో కార్డియాక్ అరెస్ట్ తో యువకులు, పిల్లలు కూడా చనిపోతున్నారు. ప్రభుత్వాలు దీనిని సీరియస్ గా తీసుకొని ఈ మరణాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలికి అధికారి పాదపూజ

- కాప్రా సర్కిల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- కార్మికులకు పాదపూజ చేసిన పర్యవేక్షణ అధికారి సుదర్శన్
- మహిళల ప్రాధాన్యతను వివరిస్తూ ఆటపాటలతో సందడి



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని హైదరాబాద్‌లో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ఒక అధికారి పాదపూజ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా కాప్రా సర్కిల్‌లో జీహెచ్ఎంసీ ఉద్యోగులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా పారిశుద్ధ్య కార్మికులకు పర్యవేక్షణ అధికారి సుదర్శన్ సన్మానం చేశారు. అనంతరం, కార్మికురాలి పాదాలను కడిగి పూలుజల్లి పాదపూజ చేశారు. మహిళల ప్రాధాన్యతను వివరిస్తూ అధికారులు, కార్మికులు ఆటపాటలతో సందడి చేశారు.

# అఖిల పక్షానికి కమలం, కారు దూరం.. హాట్ టాపిక్‌గా రెండు పార్టీల తీరు

- కీలక అంశాలపై స్టాండ్ చెప్పాల్సి వస్తుందనే దూరంగా ఉన్నారా?
- కేంద్ర మంత్రులకు ఫోన్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి
- రాలేమంటూ బండి, కిషన్ రెడ్డి రిప్లయ్
- తాము హాజరు కావడం లేదని ప్రకటించిన బీఆర్ఎస్
- ఎంఐఎం తరఫున హాజరైన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ
- రాష్ట్రానికి నిధులు రాబట్టడంపైనే ప్రధానంగా చర్చ





**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్?లో ఏర్పాటు చేసిన సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉన్నారు. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్?కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఇవాళ ప్రజాభవన్?లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్?కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్?ను సైతం ఆహ్వానించారు. ఇవాళ ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా ప్రజాభవన్?లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఇవాళ్టి సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు.

### కీలక అంశాలపై స్టాండ్ చెప్పాల్సి వస్తుందనేనా..?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలు మార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్?ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే మీటింగ్? కు రాలేదనే చర్చ ఉంది.

# ఇంత క్రూరంగా ఉన్నారేంట్రా బాబూ..వాట్సాప్ గ్రూప్ నుంచి తొలగిస్తే కాల్చి చంపేస్తారా




**హైదరాబాద్ పెన్ పవర్:**అక్కడి బలహీనమైన చట్టాలు..మరణాయుధాలు ఈజీగా దొరకడం హింసను ప్రేరేపిస్తున్నాయి. చిన్న చిన్న కారణాలతో ఏకంగా ప్రాణాలే తీస్తున్నారు. అమాయకులను చంపేస్తున్నారు. గ్రూప్ చాట్ నుంచి తనను తొలగించాడని వాట్సాప్ అడ్మిన్?ను ఓ వ్యక్తి దారుణంగా హతమార్చాడు. పవిత్రమైన రంజాన్ మాసంలో కూడా ఇలాంటి దారుణానికి పాల్పడ్డాడు. పాకిస్తాన్ పెషావర్?లో జరిగిన ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంలో వెలుగులోకి వచ్చింది. పాకిస్తాన్‌లోని పెషావర్ శివార్లలో గురువారం సాయంత్రం కాల్పులు జరిగాయి. అష్పాక్ అనే వ్యక్తి ముష్తాక్ అనే మరో వ్యక్తిపై తుపాకీతో కాల్పులు జరిపాడు. దీంతో ముష్తాక్ అక్కడికక్కడే చనిపోయాడు. ఈ కాల్పులకు కారణం చాలా చిన్నదే..అయినా దారుణంగా చంపేశాడు. వాట్సాప్ చాట్ నుంచి తనను తొలగించాడని కోపంతో హతమార్చాడు.

ఇద్దరం మాట్లాడుకుందాం అని పిలిపించి మరీ కాల్పులు జరిపాడని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించారు. నిందితుడు అష్ఫాక్ ను పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. ఈ ఘటన సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యింది. దీంతో నెటిజన్లు విచారం వ్యక్తం చేస్తూ పోస్టులు షేర్ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇటువంటి హింసను చాలామంది నెటిజన్లు వ్యతిరేకించారు. మరణాయుధాలు సులభంగా దొరకడం, పాకిస్తాన్ లో గిరిజన ఆచారాలు, ఆ ప్రాంతంలో చట్టాల అమలు బలహీనం కారణంగా చిన్న వివాదాలు ప్రాణాంతక ఘర్షణలకు దారితీస్తున్నాయని విచారం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వెళ్లినందుకు మహేశ్వర్ రెడ్డి బాధపడుతున్నారు: టీపీసీసీ అధికార ప్రతినిధి

- విమర్శలు చేస్తే కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తామని మహేశ్వర్ రెడ్డి భావిస్తున్నారని ఎద్దేవా
- బీజేపీ గెలిచిన రెండు ఎమ్మెల్సీ స్థానాలు బీఆర్ఎస్ పెట్టిన భిక్ష అని వ్యాఖ్య
- నిధులు తేవడం చేతకాదని బీజేపీ నేతలు ఒప్పుకోవాలన్న సత్యం శ్రీరంగం



**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ పార్టీ నుంచి అనవసరంగా బీజేపీలోకి వచ్చానని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి బాధపడుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ గెలిచిన రెండు ఎమ్మెల్సీ స్థానాలు బీఆర్ఎస్ పెట్టిన భిక్ష అని గుర్తుంచుకోవాలని ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులపై ఎంపీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తే కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాలేదని మండిపడ్డారు. నిధులు తేవడం చేతకాదని ఒప్పుకోవాలని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డికి బీజేపీ కార్యాలయంలో కనీసం కుర్చీ కూడా లేదని, అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తామని మహేశ్వర్ రెడ్డి భావిస్తున్నట్లుగా ఉందని అన్నారు. కానీ ఆయనకు అంత సీన్ లేదని అన్నారు.

పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేసీఆర్ అంటున్నారని, ఆయన మాటలను ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రజాపాలనలో తమ ప్రభుత్వం విఫలం

కాలేదని అన్నారు. కానీ ప్రజలకు చేసింది చెప్పడంలో విఫలమయ్యామని అన్నారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని, బీఆర్ఎస్‌కు చింత చచ్చినా పులుపు చావలేదని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని, రేవంత్ రెడ్డి దానిని గాడిలో పెడుతున్నారని చెప్పారు.

# మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్
# ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉందపి మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చింది. 'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఎడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు.ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి.మీ అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పి, ఏడాదిన్నరగా మాట తప్పిన హామీలను గుర్తు చేస్తున్నాను. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2500. ఇప్పటికీ అమలు లేదు. సంవత్సరానికి 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తమన్నరు. అతీగతీ లేదు. 18 ఏళ్లు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తమన్నరు. ఊసే లేదు. ఆడబిడ్డ పెళ్లికి



లక్ష ఆర్థిక సాయంతో పాటు, తులం బంగారం ఇస్తామన్నరు. జాడే లేదు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటు, ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తమన్నరు. పత్తాలేదు. డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తం అన్నరు. ప్రస్తావన లేదని అన్నారు. ఆశా వర్కర్లకు తక్షణమే వేతనాలు పెంచుతం అన్నరు. సోయి లేదు. ఇందులో ఒక్క హామీని అమలు చేయకుండా, నేడు వేడుకలు జరుపుకోవడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రాష్ట్రం లో మహిళలకు రక్షణ కరువైంది. మహిళల పై అత్యాచారాలు, లైంగిక వేధింపుల ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. మహిళల పై నేరాలు అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. మహిళా రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయి,గురుకులాల్లో విద్యార్థినులు బలవన్మరణాలకు పాల్పడుతుండటం దారుణం. మహిళా సాధికారికత, భద్రత మాటలకే పరిమితమైంది. ఈ ప్రభుత్వానికి నిజంగా మహిళల పట్ల గౌరవం ఉంటే, వారి సంక్షేమం పట్ల చిత్తశుద్ది ఉంటే నేడు జరిగే ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో ఈ హామీల అమలు ఖచ్చితమైన తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం.? ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ చేసిన మోసానికి గాను నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా జరిగే మహిళా దినోత్సవ వేడుకల్లో యావత్ కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశం భారత దేశం.

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ బీజేపీ నగర కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గోన్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళల సమస్యలను అధిగమించి, మహిళా సమాజాన్ని ఎలా ప్రోత్సహించాలనే అంశంపై ప్రపంచం ముందుకు వెళ్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ, , బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపు మేరకు దేశంలోని అన్ని నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో మహిళా దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. మహిళలు సవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళు న్న తీరును ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి. మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశం భారత దేశం. ఫైటర్ విమానాలు నడపడంలో, పైల ట్లుగా, స్పేస్ టెక్నాలజీ రూపకల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్యాంకుల్లో, పోలీసు రంగంలో, రెవెన్యూ, ఉపాధ్యాయులుగా, ఐటీ రంగంలో ఇలా ఏ రంగంలో చూసినా మహిళలు చాలా నమ్మకంతో, ధైర్యంతో, అంకిత భావంతో పనిచేస్తున్నారు. హైదరాబాద్లో లక్షలాది మంది ఆడబిడ్డలు ఐటీ రంగంలో కీలక పాత్రపోషి స్తున్నారు. ఏ రంగంలో కూడా వివక్ష ఉండకూడ దని, ఆర్మీలో కూడా మహిళలకు ప్రధాని నరేంద్ర మోదీ అవకాశం కల్పించారు. భగభగమండే ఎండలో, ఎముకలు కొరికే చలిలో కూడా దేశ సరిహద్దుల్లో ఏకే 47 పట్టుకుని మహిళా జవాన్లు పహారా కాస్తున్నారు. రాజకీయ రంగంలో కూడా మహిళలు ముందు ఉండాల్సిన అవసరం ఉందని, వార్డు మెంబర్ నుంచి పార్లమెంటు సభ్యుల వరకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నడుం బిగించారు.ఏ కాంగ్రెస్ ప్రధాని కూడా మహి ళలకు రిజర్వేషన్లు కల్పించే ధైర్యం చేయలేదు. మన ప్రధాని నరేంద్ర మోదీ గారు మాత్రమే లోక్ సభ, అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేష న్లు కల్పించే బిల్లు తీసుకొచ్చి ఆమోదింప జేశారు.అన్ని విషయాల్లో కూడా ప్రధాని మోదీ గారు మహిళలను ప్రోత్సహిస్తున్నారు. వ్యవసాయ రంగంలో మహిళలను పోత్సహించేందుకు డ్రోన్ దీదీ పథకం ద్వారా డ్రోన్లను అందించారు.రాజకీయ నాయకుల ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా ముస్లిం మహిళలకు అనేక హక్కులు ఉండేవి కావు.త్రిపుల్ తలాక్ ను రద్దు చేసే ధైర్యం ఏ ప్రభుత్వం చేయలేదు. కానీ నరేంద్ర మోదీ మాత్రం ధైర్యంగా ముందుకొచ్చి, త్రిపుల్ తలాక్ ను రద్దు చేసి, ముస్లిం మహిళల కళ్లల్లో ఆనందం చూశారు.దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీది. మరో సారి రాష్ట్రపతిని చేయాల్సిన అవకాశం వచ్చినప్పుడు దళిత సామాజిక వర్గానికి చెందిన రామ్ నాథ్ కోవింద్ ను, మూడోసారి గిరిజన మహిళను దేశ రాష్ట్రపతిగా చేసిన ఘనత నరేంద్ర మోదీ గారిది. మహిళలు ఎవరూ భయపడొద్దని, గట్టిగా నిలబడాలనేదే ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్ష. ఆడ బిడ్డలందరికీ అండగా నిలబడతానని ఆయన మాటిచ్చారు. వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తున్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం, దేశ అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీగారు. దేశంలో మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఉగ్రవాదం, తీవ్రవాదం అనే మాట వినిపించట్లేదు.దేశం మొత్తం శాంతి భద్రతలు ఉన్నాయి. ఆయన వచ్చిన తర్వాత జమ్మూ, కశ్మీర్ లో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతున్నారు. 370 అధికరణ తీసేశాం.ఎలాంటి ఘర్షణ లేకుండా అయోధ్యలో భవ్యమైన, దివ్యమైన రామ మందిరాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించుకున్నాం.దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఉండాలి.ఆత్మ నిర్భరత సాధించాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాలి.2047 నాటికి దేశంలోని ప్రతి మహిళకు సౌకర్యాలు అందించాల్సిన అవసరం ఉంది. మహిళలు కూడా అభివృద్ధి చెందితేనే 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా, వికసిత భారత్గా మారుతుంది. మోదీ ప్రధాని అయిన వెంటనే మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు 12 కోట్ల ఇళ్లలో టాయిలెట్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని ప్రతి మహిళకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందించిన ఘనత ప్రధాని నరేంద్రమోదీ ది.దేశంలోని మహిళల సాధికారతను మరింత పెంచేలా, దేశ ధర్మాన్ని కాపాడే శక్తిని నరేంద్ర మోదీ గారిని ఆశీర్వదించాలని కోరుతున్నాను. బస్తీల్లో పొదుపు సంఘాలను ప్రోత్సహించే దిశగా మహిళా మోర్చా కార్యకర్తలు కృషి చేయాలి. పొదుపు సంఘం అంటే ఆత్మ విశ్వాసం అనే విషయం గుర్తుంచుకోవాలి. పొదుపు సంఘాలకు రూ.20 లక్షల వరకు రుణాలు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తోందని అన్నారు.

## కాలువలో పడిన కారు
### ఒకరు మృతి..ఇద్దరు గల్లంతు
### మహిళను కాపాడిన గ్రామస్తులు

**వరంగల్: పెన్ పవర్:** వరంగల్ జిల్లాలో తీవ్ర విషాదం జరిగింది. ఒక కారు ప్రమాదవశాత్తు కాలువలో పడింది. ఘటనలో తండ్రి కూతురు గల్లంతు అయ్యారు. కొడుకు మృతి చెందాడు. తల్లిని గ్రామస్తులు కాపాడారు. వరంగల్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ కుటుంబంతో సహా కారులో ప్రయాణిస్తుండగా, సంగెం మండలం తీగరాజుపల్లి సమీపంలోని ఎస్సారెస్పీ కాలువలో వారి కారు ప్రమాదవశాత్తు పడిపోయింది. ప్రవీణ్ భార్య కృష్ణవేణిని గ్రామస్తులు కాపాడగా కొడుకు అప్పటికే మృతి చెందాడు, కాలువలో గల్లంతైన తండ్రి కూతురు కోసం స్థానికులు గాలిస్తున్నారు.

## అసెంబ్లీకి వస్తా...
## కాంగ్రెస్ అంతు చూస్తా:



**కేసీఆర్: పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగి పోయారని మాజీ సీఎం కెసిఆర్ అన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రభుత్వ తీరును ఎండగడతానని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తోంది. కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలు ఇప్పుడు తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ దే అధికారం వచ్చే నెల 27న వరంగల్లో లో జరిగే సభలో కాంగ్రెస్ బీజేపీని నిలదీస్తాం అని పేర్కొన్నారు.

# మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**కరీంనగర్ పెన్ పవర్:**ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ విధులను నిర్వహిస్తూనే తమకంటూ సమయం కేటాయించు కోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రన్నర్స్, సైకిలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్ల వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1200 మంది మహిళలు, యువతులు చేనేత వస్త్రాలు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి ప్రతిమ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని మూడు కిలోమీటర్లు నడిచారు.

స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా ప్రతిమ మల్టీప్లెక్స్ వరకు వెళ్లి వరకు తిరిగి స్టేడియానికి వచ్చినవారికి మెడల్స్ అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, నగరపాలక డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ సైక్లిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ పసుల, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## గాళ్స్ హాస్టల్ లో స్పై కెమెరాలు

**హైదరాబాద్, మార్చి 8, పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్–కిష్టారెడ్డిపేట మైత్రి విల్లాస్‌లోని లక్ష్మి గర్ల్స్ హాస్టల్‌లో స్పై కెమెరా ఎగరడం ఇప్పుడు సంచనంగా మారింది. కిష్టారెడ్డి పేటలో మైత్రి విల్లాస్‌లో బండారు మహేశ్వర్ అనే వ్యక్తి లక్ష్మి గర్ల్స్ హాస్టల్ నడుపుతున్నాడు. సమీపంలోని ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినులు ఈ హాస్టల్‌లో నివసిస్తూ చదువుకుంటున్నారు. అయితే శుక్రవారం హాస్టల్‌లో ఓ గదిలో అనుమానాస్పద వస్తువు గుర్తించడం కలకలం రేపింది. అదనపు ఛార్జర్‌లా ఓ వస్తువు కనిపించడంతో విద్యార్థినులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.హాస్టల్‌లో ఉండే విద్యార్థినిలు స్పై కెమెరాను గుర్తించి అమీన్ పూర్ పోలీసులకు కంప్లైంట్ చేసారు. సమాచారం తెలుసుకున్న అమీన్ పూర్ పోలీసులు హాస్టల్‌కు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. హాస్టల్ నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. స్పై కెమెరాలోని పలు చిప్స్‌ను పోలీసులు పరిశీలించారు.విచారణలో కీలక విషయాలు బయటకు వచ్చాయి. ఇంట్లో భార్య, తల్లి గొడవ పడుతున్నారని మహేశ్వరరావు అనే వ్యక్తి మొదట ఇంట్లో స్పై కెమెరా పెట్టాడు. ఆ తర్వాత ఎవరు ఏం చేస్తున్నారో తెలుసుకోవడానికి ఓ కెమెరాను కొన్నాడు. దీని కోసం హాస్టల్ కిచెన్‌లో సీక్రెట్ కెమెరా పెట్టాడు. అక్కడితో ఆగకుండా ఎవరికి తెలియకుండా అమ్మాయిల రూమ్‌లో కెమెరా పెట్టాడు మహేశ్వరరావు. కాగా.. ఓ యువతి కెమెరా చూసి పసిగట్టడంతో ఈ బాగోతం బయటపడింది.ఇదిలా ఉంటే.. హైదరాబాద్ అమీన్‌పూర్‌లోని ఓ గర్ల్స్ హాస్టల్‌లో స్పై కెమెరాల వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. హాస్టల్‌లోని అమ్మాయిలు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. మైత్రి విల్లాస్ 75 లేడీస్ హాస్టల్ లో స్పై కెమెరాలున్నాయని గుర్తించడంతో.. అందులోని మహిళలు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. మరోవైపు పోలీసులు స్పై కెమెరాల్లోని చిప్‌ను పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు 3 స్పై కెమెరాలు, చిప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అమీన్‌పూర్ స్టేషన్‌లో నిందితుడ్ని విచారణ చేస్తున్నారు. అయితే గతంలో కూడా ఇలాంటి సీక్రెట్ కెమరాలు పెట్టాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్ని కోణాల్లో ఎంక్వయిరీ చేపట్టిన పోలీసులు.. నిజా నిజాలు తేల్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

**హైదరాబాద్, మార్చి 8, పెన్ పవర్:** టన్నెల్ ప్రమాద ఘటనకు సంబంధించి 15వ రోజు కూడా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీ విషయంలో టన్నెల్ ఎండ్ పాయింట్ సమీపంలోని రెండు స్పాట్స్ కీలకంగా మారాయి. ఇదివరకే రెండు స్పాట్స్ గుర్తించి, తవ్వకాలు చేస్తోన్న రెస్క్యూ బృందాలు. కేరళ నుంచి వచ్చిన ప్రత్యేక డాగ్ స్క్వాడ్ సైతం శుక్రవారం అవే స్పాట్స్ ను గుర్తించాయి. దీంతో రెండు చోట్లా తవ్వకాలు సంక్లిష్టంగా మారాయి. భారీగా నీరు ఊరుతుండడంతో మూడు పంప్ లతో నీటిని బయటకు పంపుతున్నారు.ఎండ్ పాయింట్ సమీపంలో ౹ఃఓ మిషన్ ముందు భాగం శకలాలతో పూర్తిగా బురదలో కూరుకుపోయింది. మిషన్ కింద కంపార్ట్ మెంట్ లో కార్మికుల ఆచూకీ ఉండొచ్చని రెస్క్యూ బృందాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు టన్నెల్ లో విరిగిపోయిన ౹ఃఓ మిషన్ శకలాలను వేగంగా బయటికి తీస్తున్నారు. అయితే ప్రస్తుతం టన్నెల్‌లో త్వకాలు జరుపుతున్న ప్రాంతంలో భరించలేనంతగా దుర్వాసన వస్తున్నట్లు సమాచారం. బహుషా అక్కడే కార్మికుల ఆచూకీ ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# తెలంగాణకు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి




**మహబూబ్ నగర్ పెన్ పవర్:**
మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో రూ. 3,225 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న అమరరాజా గిగా ఫ్యాక్టరీ –1, ఆల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్, లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్లకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అమరరాజా అడ్వాన్స్డ్ సెల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్" తెలంగాణలో 262 ఎకరాల విస్తీర్ణంలో పదేళ్లలో రూ. 9,852 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 4,500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది. ఇప్పటికే రెండు యూనిట్లు నిర్మాణంలో ఉండగా, తాజాగా రూ. 1,900 కోట్లతో మూడో యూనిట్ నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని అన్నారు.ఆల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్" లిథియం ఫెర్రో ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్ పీ) టెక్నాలజీ ఆధారంగా బ్యాటరీలు, ఇతర కీలక పదార్థాలను ఉత్పత్తి చేయనుంది. దివిటిపల్లిలో 20 ఎకరాల విస్తీర్ణంలో రూ. 800 కోట్ల వ్యయంతో మూడేళ్లలో రెండు దశల్లో ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తి కానుంది. సుమారు 300 మందికి ఉపాధి లభిస్తుంది.

సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్"క్యాన్స్, క్యాప్స్ తయారీ సంస్థ. ఇది నికెల్ పూతతో స్టీల్ క్యాన్లు, లిథియం అయాన్ సెల్స్ కోసం క్యాప్స్ ను ఉత్పత్తి చేయనుంది. రూ.23 కోట్ల వ్యయంతో 6 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ప్లాంట్ ద్వారా 150 మందికి ఉపాధి కల్పించనుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పై విశ్వాసం ఉంచి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలకు కృతజ్ఞతలు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు.ఇతర రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నా. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించాలని కోరుతున్నాని అన్నారు.సెమీ కండక్టర్స్ పరిశ్రమల ఏర్పాటుకు, అభివృద్ధికి తెలంగాణ అనుకూలంగా ఉంది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చొరవ తీసుకుని, తెలంగాణ లో సెమీ కండక్టర్స్ పరిశ్రమల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనేక చర్యలను తీసుకుంటున్నాం. ప్రత్యేకంగా తెలంగాణ ఎలక్ట్రిక్ వెహికల్ ఛ ఎనర్జీ స్టోరేజ్ పాలసీ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చాం. దివిటిపల్లిలో ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్(ఈఎంసీ) కోసం భూములు త్యాగం చేసిన రైతులకు కృతజ్ఞతలు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ క్లస్టర్ ను మరింత అభివృద్ధి చేసి, తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తాం. తెలంగాణలో చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మా లక్ష్యం. పరిశ్రమలను ఒక్క ప్రాంతానికే పరిమితం చేయకుండా అన్ని ప్రాంతాలకు విస్తరిస్తమని అన్నారు.

# ఎస్ఎల్బీసీ ఘటన.. సహాయక చర్యలు వేగవంతం

**దోమల పెంట పెన్ పవర్:**ఎస్.ఎల్.బి.సి. లో జరిగిన ప్రమాద సంఘటన ఒక జాతీయ విపత్తు అని సొరంగం లో చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి, సహాయక చర్యలలో ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకుంటు న్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శనివారం ఉదయం అచ్చంపేట శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దోమల పెంట ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ను సందర్శించి వివిధ రంగాల నుంచి పనిచేస్తున్న రెస్క్యూ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను గుర్తించేందుకు ఇప్పటి వరకు జరిగిన పురోభివృద్ధి పై రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షణ చేస్తున్న రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్మీ కమాన్డెంట్ పరిక్షిత్ మెహ్రా మంత్రికి వివరించారు. ఎన్.జి.ఆర్. ఐ. , జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా, క్యాడవర్ డాగ్ బృందం, ర్యాట్ మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులతో చర్చించి సహాయక చర్యలు వేగంగా జరగకపోవడానికి గల కారణాలు, అడ్డంకులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వివరిస్తూ.... సహాయక చర్యల్లో అవాంతరాలను అధిగమిస్తూ వేగంగా సహాయక చర్యలు కొనసాగుతాయని, సొరంగం లోపల సరిగ్గా ఆక్సిజన్ స్థాయి లేకపోవడం, నీరు అధికంగా ఊరటం, టి.బి.యం యొక్క దృఢమైన లోహ శకలాలు రాళ్లు, మట్టితో కూరుకుపోయి ఇబ్బందులు ఉన్నప్పటికీ సహాయక చర్యలు కొనసాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేసే కార్మికులు, అధికారులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరగా కార్మికులను గుర్తించేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ఎంత నిధులు ఖర్చు అయిన సరే ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. టి.బి.యం శకలాలు రాళ్లు, మట్టి, నీళ్లలో కూరుకుపోయి ఉండటంతో రెస్క్యూ చేసే సిబ్బందికి సైతం ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున అన్వి రోబోటిక్ నిపుణులతో సహాయక చర్యలు చేపట్టేందుకు 4 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. రోబోలను వెంటనే రంగంలోకి దింపాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

సహాయక చర్యలో అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న అధికారులు, నిపుణులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. తాను తిరిగి 11వ తేదీన ఇక్కడికి వస్తానని..రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఇక్కడికి రావడమా లేదా హైదారాబాద్ లోనే ఎస్ ఎల్ బి సి రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేస్తున్న ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహంచడం జరుగుతుందన్నారు. సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు డా. వంశికృష్ణ, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ డోగ్రా రెజిమెంట్ కమాండెన్ట్ పరిక్షీత్ మెహ్రా, మిలటరీ ఇంజనీర్ వికాస్ సింగ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. కమాన్డెన్ట్ ప్రసన్న కుమార్, ఎస్.డి.ఆర్.ఎఫ్ కమాన్డెట్ ప్రభాకర్, సింగరేణి, రైల్వే, ఎన్.జి.ఆర్. ఐ, హైడ్రా తదితర రంగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాకు కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీర్వాదాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఇక్కడ ఆయన నవ్‌సరిలోని లఖ్‌పతి సోదరీమణులతో సమావేశమయ్యారు. నవ్‌సరిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, 'నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి, నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు అని ఆయన అన్నారు. ప్రధాని మోదీ ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. దీనికి ముందు, అతను ఓపెన్ జీప్‌లో హెలిప్యాడ్ నుండి దాదాపు 700 మీటర్ల రోడ్ షో చేయడం ద్వారా వేదిక వద్దకు చేరుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకే మహిళా పోలీసు సిబ్బందిని మాత్రమే భద్రతా సిబ్బందిగా నియమించారు. ఇది దేశంలోనే తొలిసారిగా జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని గర్వంగా చెప్పుకోగలను అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. నా జీవిత ఖాతాలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీర్వాదాలు ఉన్నాయి. ఈ ఆశీర్వాదాలు నిరంతరం పెరుగుతున్నాయి. అందుకే ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని చెబుతున్నానని ప్రధాని స్పష్టం చేశారు. బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ, మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక రోజున ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, వారి ప్రేమ, ఆప్యాయత, ఆశీర్వాదాలకు నేను మాతృశక్తికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. గుజరాత్ సఫల్ ? గుజరాత్ మైత్రి అనే రెండు పథకాలను ప్రధాని మోదీ ఇక్కడి నుంచి ప్రారంభించారు. అనేక పథకాల నుండి డబ్బును నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం జరిగింది. దీనికి అభినందనలు తెలిపిన ప్రధాని మహిళలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించిందని ఆయన అన్నారు. మా ప్రభుత్వం మహిళల జీవితాల్లో గౌరవం, సౌలభ్యం రెండింటికీ అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. కోట్లాది మంది మహిళలకు మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా వారి గౌరవాన్ని పెంచామన్నారు. కోట్లాది మంది మహిళలను వారి ఖాతాలను తెరవడం ద్వారా బ్యాంకింగ్‌కు అనుసంధానించామన్నారు. ఉజ్వల సిలిండర్లను అందించడం ద్వారా, మహిళలను పొగ వంటి సమస్యల నుండి రక్షించామని ప్రధాని మోదీ తెలిపారు. సామాజిక స్థాయిలో, ప్రభుత్వ స్థాయిలో, పెద్ద సంస్థలలో, మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అది రాజకీయ రంగం అయినా, క్రీడా రంగం అయినా, న్యాయవ్యవస్థ అయినా, పోలీసులైనా.. దేశంలోని ప్రతి రంగంలోనూ, ప్రతి కోణంలోనూ మహిళల జెండా ఎగురుతోందని ప్రధాని పేర్కొన్నారు. దేశ ఆత్మ గ్రామీణ భారతదేశంలో నివసిస్తుందని గాంధీజీ చెప్పేవారు అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. గ్రామీణ భారతంఆత్మ గ్రామీణ మహిళల సాధికారతలో నివసిస్తుందని దానికి మరో వాక్యాన్ని జోడిస్తున్నానన్నారు అందుకే ఎన్డీయే ప్రభుత్వం మహిళల హక్కులకు, మహిళలకు కొత్త అవకాశాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని గుర్తు చేశారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా ఆటో డ్రైవర్, మహిళా గాయని కి ఘనంగా సన్మానం

**హైదరాబాద్ పెన్ పవర్:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును కర్ర సత్య ప్రసన్నా రెడ్డి కట్ చేసి మహిళా కాంగ్రెస్ శ్రేణులకు అందించి ఆనందాన్ని పంచుకోవడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్య ప్రసన్నా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మొట్టమొదటిగా మహిళల సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిన నెల రోజుల్లో ప్రవేశపెట్టిన ఉచిత బస్సుతో చాలామంది మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారు, దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 1200 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే అందజేసి మధ్యతరగతి మహిళల కుటుంబాలలో ఆనందాన్ని నింపినారు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తుతో చిన్న చిన్న పరిశ్రమలు నడుపుకునే మహిళలు లాభాలు గడిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారు, ప్రధానంగా నేడు




మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో 150 బస్సులను మహిళల ద్వారా నడిపించాలని నిర్ణయం హర్షించదగ్గ విషయం దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా కాంగ్రెస్ పక్షాన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్షంలో అడుగు పెట్టే స్థాయికి ఎదిగినారు, రాజకీయ రంగంలో మహిళలు అత్యున్నత స్థాయికి ఎదగాలి ఇంకా రాజకీయ వేదికలలో మహిళలకు సముచిత స్థానం లభించడం లేదు, మహిళలు వివరి స్థానాన్ని వారు కాపాడుకోవడానికి శ్రమించాలి మహిళా చట్టాలను పటిష్టంగా అమలుపరిచే బాధ్యతలను చేపట్టే స్థాయికి మహిళలు చేరుకున్నప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నానని అన్నారు. కార్యక్రమానంతరం భారత నారీశక్తి అంతర్జాతీయ అవార్డు గ్రహీత సింగర్ కృష్ణవేణి మహిళా ఆటో డ్రైవర్ శ్రీమతి. ఉమ దేవి శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దే

**హైదరాబాద్ పెన్ పవర్:** అన్ని రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత నానాటికి పెరుగుతుందని భవిష్యత్తు మొత్తం ఏఐదేనని భారత్ లైట్ హౌస్ సీఈవో మోహన్ కుమార్ అన్నారు. ఏఐపై విద్యార్థులు యువతకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా హైటెక్ సిటీ లోని ట్రై డెంట్ హోటల్లో ఏఐ గవర్నెన్స్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని బీసీ దళ్ అధ్యక్షుడు కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరై జెనసిస్ సీఈఓ వినయ్ కుమార్, దీప్తి లతో కలిసి ఆవిష్కరించారు. ఏఐతో ఉద్యోగాలు పోతాయి అన్న ఆందోళన విడి యువత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై నైపుణ్యాలు సాధించాలని అన్నారు.

## సునరిత దంపతులను పరామర్శించిన తలసాని

**హైదరాబాద్ పెన్ పవర్:** మలక్ పేట కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అజిత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి దంపతులను శనివారం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. వారి కుమారుడు కనిష్క్ రెడ్డి ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం ముసారాం బాగ్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆజాం, సామా ప్రభాకర్ రెడ్డి, విఠల్ రెడ్డి, నర్సింగ్, నరేష్ తదితరులు ఉన్నారు.

## మండుతున్న ఎండలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండగా.. కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రతీ రోజు ఉష్ణోగ్రతలు పెరిగిపోతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వాతావారణ శాఖ కీలక ప్రకటన చేసింది. 36 నుంచి 40 డిగ్రీల మధ్య పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. అయితే.. ఆంధ్రప్రదేశ్ లో రాబోయే 3 రోజులు వాతావరణ పరిస్థితులు ఎలా ఉండనున్నాయో ఒకసారి చూడండి..

దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్ ? యానాంలో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి..

**కోస్తా ఆంధ్రప్రదేశ్ �œ యానాం :-**

శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-**

శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**రాయలసీమ :-**

శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. అని.. అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు ప్రకటనలో తెలిపారు.

## లారీ, ఐచర్ ఢీ డ్రైవర్ మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇచ్చోడ వైపు నుండి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న లారీ గుడిహత్నూర్ బస్టాండ్ సమీపం లో అదుపుతప్పి జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఐచర్ వాహనాన్ని ఢీకొనీ సర్వీస్ రోడ్ పై బోల్తా పడింది. ఈ ప్రందంలో లారీ డ్రైవర్ క్యాబిల్లో చిక్కుకొని మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని చర్యలు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గుట్టలో వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవపై ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు నరసింహుడు. నయన మనోహరంగా స్వామివారు, అలంకార సేవపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు స్వామి వారు.. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రలు,వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ పై ఊరేగారు.ఈ రోజు రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

## ఏఎస్సై చిత్రహింసలకు యువకుడికి నరకం

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** అశ్వారావుపేట మండలంలోని నారంవారి గూడెం గ్రామానికి చెందిన కలపాల నాగరాజు అనే దళిత యువకుడిపై కోడిపుంజు దొంగతనం ఆరోపిస్తూ ఓ వ్యక్తి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదును స్వీకరించిన ఏఎస్సై రామ్మూర్తి విచారణ పేరుతో నాగరాజును స్టేషన్ కి పిలిపించి చిత్రహింసలకు గురిచేశాడు.కోడిపుంజు దొంగలించినట్టు ఒప్పుకోవాలని, నారంవారిగూడెం గ్రామ పరిసర ప్రాంతాల్లో ఏ దొంగతనం జరిగినా నువ్వే భాద్యుడిని అని ఒప్పుకుని అంగీకార పత్రం రాసి సంతకం పెట్టి ఇవ్వాలని భయబ్రాంతులకు గురిచేశాడు.విచారణలో భాగంగా సీన్ రిక్రియేషన్ పేరుతో పోలీస్ వ్యానులో దొంగతనం జరిగిన ప్రదేశానికి తీసుకువెళ్ళి ఫిర్యాడిదారుడి ముందే బాధిత యువకుడి జుట్టు పట్టుకుని చితకబాదాడు.యువకుడి భార్యను సైతం దొంగతనం కేసులో అరెస్టు చేస్తానని హెచ్చరించాడని బాధితుడి భార్య విలపించింది. మళ్ళీ స్టేషన్ కి తెచ్చి కరెంట్ షాక్ ఇచ్చి చిత్రహింసలకు గురిచేశారని బాధితుడు వాపోయాడు.తనను చిత్రహింసలకు గురిచేసిన వారిలో ఏఎస్సై రామ్మూర్తితో పాటు మరో ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారని బాధిత యువకుడు తెలిపాడు.

ఏఎస్సై వూకే రామ్మూర్తి అవినీతి పరుడని,డబ్బు ఎరగా చూపించి గ్రామంలో కొందరు నాగరాజు పై థర్డ్ డిగ్రీ చేసేలా ప్రేరేపించారని దళిత సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.పోలీసులు విచక్షణా రహితంగా కొట్టడంతో బాధితుడు లేచి నిల్చునే స్థితిలో కూడా లేడని,రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# త్వరలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేసేలా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తోంది ఈ క్రమంలో తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం అర్హులను ఎంపిక చేసింది.

తొలి విడతలో ఇప్పటికే 72,045 మంది లబ్ధిదారులకు అధికారులు ఇళ్లను మంజూరు చేశారు. ప్రస్తుతం అర్హుల లిస్టు ప్రకటించిన గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాల్లో అర్హుల ఎంపికపై అధికారులు దృష్టి సారించారు. తొలి విడతలో ఇంటి స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరి చేసేలా అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు.



తాజాగా. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరిపై కీలక విషయాన్ని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త అందించారు. మరోవారం రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేపడతామని చెప్పారు.

అర్హులైన వారిని ఎంపిక చేసి, పనులు మొదలు పెడతామని అన్నారు. జాబితాలో పేర్లు రానివారికి ఆందోళన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ. మరో విడతలో లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తామని చెప్పారు.రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పైనా మంత్రి శ్రీనివాస్ రెడ్డి కీలక విషయాన్ని చెప్పారు. మార్చి నెలాఖరులోగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపడతామని చెప్పారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకొని సరిగ్గా 15నెలలు అవుతుంది ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# వరంగల్ జిల్లాలో విషాదం

**వరంగల్, మార్చి 8, పెన్ పవర్:** వరంగల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి ఎస్సారెస్పీ కెనాల్ లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో రెండేళ్ల బాలుడు మృతి చెందగా, తండ్రి, కుమార్తె కారుతో సహా గల్లంతయ్యారు. తల్లి ప్రాణాలతో బయటపడింది.వరంగల్ జిల్లాలో విషాద ఘటన జరిగింది. ఓ వ్యక్తి భార్యాపిల్లలతో కారులో స్వగ్రామం వెళ్తుండగా.. కారు అదుపు తప్పి ఎస్సారెస్పీ కెనాల్ లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో రెండేళ్ల బాబు మృతిచెందగా.. తండ్రి, ఐదేళ్ల పాప కారుతో సహ గల్లంతయ్యారు. కాగా తల్లి తృటిలో తప్పించుకుని ప్రాణాలతో భయటపడింది. ప్రత్యక్ష సాక్షులు, స్థానికులు తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్(30) ఎల్ఐసీ హనుమకొండ బ్రాంచ్ లో డెవలప్ మెంట్ ఆఫీసర్ గా పని చేస్తున్నాడు. భార్య కృష్ణవేణి, కూతురు చైత్రసాయి(5), కొడుకు ఆర్యవర్ధన్(2)తో కలిసి హనుమకొండలోనే నివాసం ఉంటున్నాడు. కాగా శనివారం ఉదయం 10 గంటల సమయంలో స్వగ్రామమైన మేచరాజుపల్లికి హనుమకొండ నుంచి బయలుదేరాడు. ఈ క్రమంలోనే కారులో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం తీగరాజుపల్లి శివారుకు చేరుకున్నారు.

ఛాతిలో నొప్పి రావడంతో వెనక్కి

హనుమకొండ నుంచి బయలు దేరిన ప్రవీణ్ కుటుంబం తీగరాజుపల్లి క్రాస్ దాటి వెళ్లగా.. ప్రవీణ్కు అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి మొదలైంది. దీంతో గుండె నొప్పి వస్తున్నట్టుగా భావించిన ప్రవీణ్ తిరిగి వెనక్కి హనుమకొండకు వెళ్దామని తన భార్య కృష్ణ వేణికి చెప్పాడు. ఈ మేరకు కారును వెనక్కి తిప్పి తీగరాజుపల్లి క్రాస్ వద్దకు చేరుకోగా.. ఛాతిలో నొప్పి ఎక్కువైనట్టు తెలుస్తోంది.అప్పటికే కారు అదుపు తప్పగా.. కారుతో సహ అందరూ పక్కనే ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ లో పడ్డారు. ఛాతి నొప్పితో ప్రవీణ్ అపస్మారక స్థితికి వెళ్లగా.. కారు కెనాల్ లోకి దూసుకెళ్తున్నట్టుగా గమనించిన ఆయన భార్య కృష్ణ వేణి డోర్ తీసుకుని బయటకు దూకే ప్రయత్నం చేసింది. కానీ అప్పటికే కారు నీటిలోకి చేరగా.. కృష్ణ వేణి కారు నుంచి బయటపడి నీళ్లలో మునుగుతోంది.ఆమె ఒడిలో రెండేళ్ల బాబు నీళ్లలో కొట్టుకుపోతుండగా.. ఆ సమయంలో అక్కడున్న స్థానికులు గమనించి వెంటనే కృష్ణ వేణిని బయటకు తీశారు. కానీ అప్పటికే నీళ్లు మింగడంతో రెండేళ్ల బాబు ప్రాణాలు కోల్పోయాడు. ఇదిలాఉంటే కారు నీళ్లలో మునిగిపోగా.. ప్రవీణ్, ఐదేళ్ల కూతురు చైత్రసాయి కారుతో సహ గల్లంతయ్యారు. ఈ మేరకు స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు.ప్రవీణ్, కూతురు చైత్రసాయి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సారెస్పీ కెనాల్ లో నీళ్లు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో కెనాల్ గేట్లను క్లోజ్ చేసి సహాయక చర్యలు ముమ్మరం చేస్తున్నారు. కాగా ప్రవీణ్ ఉదంతంతో మేచరాజుపల్లిలో తీవ్ర విషాదం నెలకొంది.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని

**వేములవాడ పెన్ పవర్:**పౌరసత్వం విషయములో వివాదాన్ని ఎదుర్కొంటు రాజకీయాలకు కాస్త దూరంగా ఉంటున్న వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని కాబోయే అల్లుడిని అందరికీ పరిచయం చేశాడు. రాజన్న దర్శనం అనంతరం ఉడిపి హోటల్లో భార్య, కూతురు సంగీత కాబోయే అల్లుడు మార్క్, కొడుకు లలిత్ తో కలిసి అల్పాహారంతో సందడి చేశారు. రమేష్ బాబు కుటుంబ సభ్యులను స్థానిక క్లాత్ సెంటర్, బేకరీ యజమానులు సన్మానించారు. ఈ సందర్భంగా మీడియాతో రమేష్ బాబు మాట్లాడుతూ వేములవాడతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని కన్నతల్లి లాంటి ఊరు వేములవాడ అని తెలిపారు. తండ్రి రాజేశ్వరరావు వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాలకు 50 సంవత్సరాలుగా ఎనలేని సేవలు చేశారని, తాను సైతం వేములవాడ నియోజకవర్గానికి 10 సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహించి ఎనలేని అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. తాను ఎప్పటికీ ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటూ ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.